# ఐలా పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం అందిస్తాం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

● ఐల ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటన




**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు ఐలా ప్రతినిధులు ఇటీవల తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు,ఐలా ప్రతినిధులతో కలిసి పటాన్చెరు పట్టణ పరిధిలోని ఐలా పారిశ్రామికవాడలో పర్యటించారు. ప్రధానంగా పరిశ్రమలకు తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వర్షాకాలంలో ఈదురు గాలుల వల్ల విద్యుత్ లైన్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఎదురవుతున్నాయని,నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.వీటితో పాటు పారిశ్రామిక వాడలో నూతన రహదారుల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పారిశ్రామికవాడలో నూతన విద్యుత్ లైన్లతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అనుగుణంగా లైన్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో డిఈ భాస్కర్ రావును ఆదేశించారు.అతి త్వరలో హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పారిశ్రామిక వేత్తలకు సూచించారు.మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్,ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి,విద్యుత్ శాఖ డీఈ భాస్కర రావు,ఐలా ప్రతినిధులు రంజిత్,సురేందర్, పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన కార్యవర్గాన్ని సన్మానించిన బిఆర్ఎస్ యువ నాయకులు మాదిరి పృథ్వీరాజ్



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని ఆల్విన్ కాలనీ లో నూతనంగా ఏర్పడినటువంటి కాలనీ కార్యవర్గాన్ని శుక్రవారం సాయంత్రం ఆల్విన్ కాలనీలో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి మందిరంలో ప్రత్యేక పూజలు చేయించి,కార్యవర్గానికి దేవుడు అన్ని విధాలుగా బలం చేకూర్చాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసి నూతనంగా ఎన్నికైనటువంటి కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించిన బి ఆర్ ఎస్ యువ నాయకులు మాదిరి పృథ్వీరాజ్. అలాగే అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి సత్యనారాయణకి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లుకి,సెక్రెటరీ లక్ష్మారెడ్డికి,కోశాధికారి ఆంజనేయులుకి, సభ్యులు హైమావతి,అనిత,సుందరి, సులోచన, పెంటయ్య, శంకరయ్య, నాగభూషణంలకు శుభాకాంక్షలు తెలిపారు.

# గత ప్రభుత్వంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు జారీ చేయలేదు

● నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గం నాగిల్ గిద్ద మండలంలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా పేదలకు ఇవ్వలేదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి ఎద్దేవా చేశారు.కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతికై పాటుపడుతుందని అన్నారు.నాగలిగిద్ద మండల కేంద్రంలో 371 మంది లబ్ధిదారులకు శుక్రవారం నూతనంగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అలాగే పేదలకు సంక్షేమ పథకాలను అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కోనింటీ మాణిక్ రావు

● పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు 12 చెక్కులకు గాను రూపాయలు 5,11,000 విలువ గల చెక్కులను జహీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల వివరాలు వెల్లడించారు. అందులో ఝరాసంగం గ్రామానికి చెందిన సాయంలా లక్ష్మీకాంత్ కి రూపాయలు 60,000,బేగరి లక్ష్మయ్యకి రూపాయలు 33,000,వనంపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల మహాదేవ్ కి రూపాయలు 22,500,37,500,మచ్నూర్ గ్రామానికి చెందిన టంటం దశరత్ కి రూపాయలు 17,000,నర్సాపూర్ గ్రామానికి చెందిన భూత్నపిల్లి సిద్దన్నకి రూపాయలు33,000, 12,500,ఈదులపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల వీరేంద్రకి రూపాయలు60,000,కృష్ణపూర్ గ్రామానికి చెందిన ఎండి ఇస్మాయిల్ కి రూపాయలు60,000,ప్యారవం గ్రామానికి చెందిన బి వెంకటేశంకి రూపాయలు60,000,కుప్పనగర్ గ్రామానికి చెందిన గడ్డబాది మైబూబ్ అలీకి రూపాయలు60,000 విలువ గల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్,మాజీ సర్పంచ్ లు బస్వరాజ్ పటేల్,శ్రీనివాస్ రెడ్డి,కిషన్,అమిత్ కుమార్, ప్రభు పటేల్,నాయకులు శశి వర్ధన్ రెడ్డి, సంతు పటేల్,నాగన్న,మూసాపటెల్, అసిఫ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు కి, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్కి,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశంకి బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు.

# వివిధ సమీక్షా సమావేశాలు నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య

● నిమ్జ్ కోసం సేకరించిన భూములను పరిశీలించిన కలెక్టర్

● ఇండస్ట్రియల్ జోన్లను వేగంగా అభివృద్ధి చేయాలి



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని నేషనల్ ఇన్వెస్ట్మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (నిమ్స్) కొరకు న్యాల్కల్,ఝరాసంఘం మండలాల్లోని వివిధ గ్రామాల పరిధిలో సేకరించిన భూములను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. భూముల సేకరణ వివరాలను స్థానిక నిమ్జ్, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ మాధురి,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. తదనంతరం జిల్లాలోని పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో ఇండస్ట్రియల్ జోన్లను వేగంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో అధికారులతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ సిగాచీ పరిశ్రమల లాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.టీజీఐ పాస్ ద్వారా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# గ్రామంలో ఉన్న లైబ్రరీకి 'కుల' వివక్ష చూపిస్తున్న కార్యదర్శి, ప్రత్యేక అధికారి

● ప్రపంచ మేధావి లైబ్రరీ పేరు పెట్టకపోవడం అవమానకరం

● విశ్వరత్న అంబేద్కర్ పేరు గ్రామ సభలో తీర్మానించినా పెట్టడానికి నిరాకరణ ● ఆగ్రహించిన అంబేద్కర్ యువజన సంఘం ● అంబేద్కర్ పేరు పెట్టకపోతే తీవ్ర పరిణామం అంటున్న నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ కార్యదర్శి




**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం అంకెనపల్లి గ్రామంలో పాడుబడిన పాత లైబ్రరీ బిల్డింగ్ ఉంది,ఆ లైబ్రరీ బిల్డింగ్ నుఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రంగులు వేయించి ముస్తాబు చూపించిన అనంతరం లైబ్రరీ బిల్డింగ్ కి భారత రత్న డా. బి అర్ అంబేద్కర్ పేరు పెట్టాలని గతంలో ఉన్న సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డ్ మెంబెర్, సెక్రటరీ అధ్యక్షతన 19/06/2024 రోజున తీర్మానం చేయడం జరిగింది.అ లైబ్రరీ బిల్డింగ్ కి రిపేర్ చేసి పెయింటింగ్ వర్క్ పూర్తి చేసినాక,అంబేద్కర్ పేరు పెట్టడానికి ప్రస్తుత సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ ఇద్దరూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.పాత తీర్మానం పని చేయదు,పాత సర్పంచ్ బాడీ చేసిన ఆ తీర్మానం పని చేయదు అని బుకాయిస్తున్నారు, కావున మేము అంబేద్కర్ పేరు పెట్టలేము అని నిరాకరిస్తున్నారు. దీంతో అంబేద్కర్ యువజన సంగం వారు మళ్ళీ గ్రామ సభ పెట్టి అంబేద్కర్ పేరు పెట్టాలి అని 2 నెలల నుండి ఎంత ప్రాధేయపడి అడిగినా గ్రామ సెక్రటరీ,స్పెషల్ ఆఫీసర్ ఇద్దరూ ఏదో ఒక్క సాకుచెప్పి అభ్యంతరం తెలుపుతున్నారు.ఆ మహానీయుని పేరు పెట్టడానికి ఎందుకు ఇంత కుల వివక్ష చూపిస్తున్నారు అర్థం కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇలా అంబేద్కర్ పేరు పెట్టడాన్ని కక్ష్య సాధింపు చర్యగా వ్యతిరేకిస్తే ఎలా అని గ్రామంలో కొందరు వాపోతున్నారు.ఎలాగైనా ఈ వ్యతిరేకతని పై అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని అంబేద్కర్ పేరు పెట్టేలాగా ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు.అలాగే అధికారులు, రాజకీయ నాయకులు ఆ మహనీయుని పేరు పెట్టేలాగా చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సాయి కన్నా ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ భాగీదారి న్యాయ సమ్మేళనంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీల హక్కుల సాధన కోసం ఢిల్లీలో నిర్వహించిన భాగీదారి న్యాయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ టీజీఐఐసీ చైర్ పర్సన్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) సతీమణి నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం కోసం ఓబీసీల పాత్రను గుర్తించి, వారికి రాజకీయం,ప్రభుత్వ విధానాల్లో సమాన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ (చిన్నా) ముదిరాజ్,ఓబీసీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మవీన్ గౌడ్,డీసీసీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

## - 2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది.ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,పాండు,కాశి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న జన్య ఫౌండేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నాం

## - జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి లో ఈ నెల 28న జన్య ఫౌండేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్టు సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల నుంచి జీవశాస్త్రం,భౌతిక,రసాయన శాస్త్రం,గణిత శాస్త్రానికి సంబంధించిన నలుగురు ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు.పట్టణంలోని జిల్లా సైన్స్ కేంద్రం, జడ్పీహెచ్ఎస్ పోతిరెడ్డిపల్లిలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూచించారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

## - మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్

**సంగారెడ్డి ప్రతినిధి జూలై 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని కాంప్లెక్స్ సమావేశ కేంద్రాన్ని మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ సందర్శించారు.ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేయాలని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనీ సూచించారు.ఆర్పీలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



